# శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా

జూలై 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 4


ప్రియమైన సోదరీ సోదరులారా!

ప్రణామములు

మాస్టరుగారు ఉత్తర భారతదేశంలో విస్తృతంగా ఒక నెల రోజులకు పైగా ప్రయాణం చేసి వివిధ సెంటర్లను సందర్శించి అక్కడి అభ్యాసీల హృదయాలలో సంతోషానందాలను నింపారు.

మాస్టరుగారి 83వ జన్మదిన వేడుకలకు తిరుప్పూరులో విస్తృతమైన ఏర్పాట్లు గావించబడుచున్నవి. ఈ వేడుకలలో పాల్గొనడానికి ప్రపంచం నలుమూలల నుండి అభ్యాసీలు అధిక సంఖ్యలో రాగలరని భావిస్తున్నాము. మరొక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడానికి అభ్యాసి వాలంటీర్లు ఈ సంవత్సరం ఆగస్టు నెల 12వ తేదీన పిల్లలకు మరియు యువతకు నిర్వహించ తలపెట్టిన “అఖిల భారత వ్యాసరచన పోటీ” ల కొరకు స్కూల్స్ మరియు కాలేజీలను సందర్శించుచున్నారు.

ఈ సంచికలో బరోడాలోను మరియు ఇతర సెంటర్లలో నిర్వహించిన పూజ్య బాబూజీగారి జన్మదిన వేడుకల వివరాలు, చిల్డ్రన్స్ క్యాంపు SMRTI శిక్షణా కార్యక్రమాల గురించి, కొత్త ప్రచురణల ఆవిష్కరణ వివరాలు పొందుపరచబడినాయి.

సెప్టెంబరు 2009లో విడుదల కానున్న సంచికకు వార్తా సమాచారాన్ని ఆగస్టు 15వ తేదీలోగా పంపవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

అభివాదములతో

సంపాదక వర్గము

### 31-5-2009వ తేదీన మాస్టరుగారు న్యూఢిల్లీలో ఇచ్చిన సందేశం

మీ నియమం ఏమంటుందంటే “ప్రొద్దు పొడవక ముందే నిద్రలెమ్ము...” అందుకే దయ చేసి సూర్యోదయానికి ముందే అనగా తెల్లవారు ఝామున గం. 4-30ని॥లకు నిద్రలేచే అలవాటు చేసుకోండి. మానసిక, శారీరక శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ధ్యానమునకు ఒక గంట ప్రమాణముగా చేసుకొని ధ్యానమునకు అలారంను పెట్టుకోండి. అది మ్రోగేవరకు లేవకండి. ఖాళీ కడుపుతో ఉండండి. వాస్తవంగా దశాదేశాలు అని పిలిచిన దశనియమములు మన ప్రయోజనంకొరకే... అని గుర్తుంచుకోండి.

మనం జీవితంలో చేసేవన్నీ ఊపిరి తీసుకోవడం, తినడం మరియు త్రాగడం, పనిచేయడం, తీరిక వేళలు, నిద్రపోవడం మొదలైనవన్నీ బ్రతకడం కోసమేననే నియమాన్ని తప్పక నిర్ధారిస్తున్నాయి. మరియు బ్రతకడం అనేది కేవలం ఒక ధ్యేయం కోసం, దాని ద్వారా ఈ మానవస్థాయి నుండి దివ్యత్వం అని పిలవబడేస్థాయికి పరిణితి చెంద గలను అనే ఎఱుకను మీ అందరిలో తిరిగి తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. నా ప్రియ సోదరీసోదరులారా! ఆధ్యాత్మికతకు సామాన్య, నిరాడంబర జీవనం ఆవశ్యకమని, విలాసవంతమైన జీవనం వీటన్నింటికీ వ్యతిరేకమైనదని అంగీకరించే జ్ఞానాన్ని మనం గ్రహించాలి.

మాస్టరుగారిచ్చిన పూర్తి సందేశం యొక్క అనువాదం ఇంటర్నెట్‌లో ఈ అడ్రస్‌లో చూడండి.
http://www.sahajmarg.org/literature/speeches/change-of-satsangh-timings

## మాస్టరుగారి పర్యటనలు

### అహమ్మదాబాద్

మాస్టరు ఏప్రియల్ 25వ తేదీన అహమ్మదాబాద్ చేరుకున్నారు. 26వ తేదీన మాస్టరు సత్సంగం నిర్వహించగా వారి సత్సంగం కొరకు కాలం ఆగిందా అన్నట్లుంది తర్వాత మాస్టరువారి కాటేజ్‌ని ప్రారంభించారు. అది ఒక అందమైన, పొందికైన కట్టడం. టైల్స్‌తో నిర్మించిన పైకప్పు, మండువా లోగిలితో, విశాలమైన వరండాల నడుమ, మడవడానికి వీలైన పారదర్శకమైన తలుపులు గల ఒక పెద్ద గదితో ఈ కాటేజ్ సాంప్రదాయబద్ధంగా కనిపిస్తుంది. సాయంసంధ్య సమీపిస్తుండగా ఆయన కాటేజి నుండి బయటకు వచ్చి, దారి పొడవునా ఉన్న ప్రతి అభ్యాసినీ ప్రేమతో పలకరించారు.

### వడోదర


మాస్టరు ఏప్రియల్ 28వ తేదీన పూజ్యశ్రీ బాబూజీ మహరాజ్ 111వ జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి వడోదర విచ్చేసారు. ఈ వేడుక ఒక ప్రత్యేక ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. ప్రప్రథమంగా మాస్టర్‌గారి సమక్షంలో నూతన తరహాగా రాష్ట్రం మొత్తంగా జరపదలచిన ఉత్సవానికి ఇది కార్యరూపం దాల్చింది. అభ్యాసీలు తక్కువ సంఖ్యలో ఉన్నందున మాస్టర్‌తో సన్నిహితంగా మెలిగే అవకాశం మెరుగైంది. తద్వారా మాస్టర్ ఆ రాష్ట్రం యొక్క ఆధ్యాత్మిక అభివృద్ధిపై కేంద్రీకరించడానికి అవకాశం కలుగుతుంది.

### జైపూర్

మాస్టరు మే 14వ తేదీన జైపూర్ చేరుకున్నారు. వారికి స్వాగతం పలకడానికి అధికసంఖ్యలో అభ్యాసీలు విమానాశ్రయానికి వచ్చారు. సాయంత్రం మాస్టరు లాన్‌లోకి వచ్చి అక్కడ ఉన్న అభ్యాసీలకు సిట్టింగ్ ఇచ్చారు. మర్నాడు ఉదయం వారు ఆశ్రమానికి చేరుకుని ఉదయం సత్సంగ్ నిర్వహించారు. సాయంత్రం మరల ఆశ్రమానికి వచ్చి వారి కాటేజిలో అభ్యాసీలతో పరస్పరం సంభాషించారు.

మే 16వ తేదీన మాస్టరుగారు పనిలో తీరికలేకుండా ఉన్నారు. సాయంత్రం మాస్టరుగారు జైపూర్ ప్యాలెస్ హోటల్‌లో 6వ ప్రిసెప్టర్ల సమావేశానికి హాజరై ప్రిసెప్టర్ల నుద్దేశించి మాట్లాడి, సత్సంగాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాజస్థాన్ రాష్ట్రం నుండి మరియు చుట్టుప్రక్కల రాష్ట్రాలనుండి సుమారు 83 మంది ప్రిసెప్టర్లు పాల్గొన్నారు.

మే 17వ తేదీన మాస్టరుగారు ఉదయం నిర్వహించిన సత్సంగానికి సుమారు 1800 మంది అభ్యాసీలు హాజరైనారు. సత్సంగం తర్వాత మాస్టరు జోనల్ ఆశ్రమానికి శంకుస్థాపన చేశారు. మాస్టరు ఆశ్రమంలో సాయంత్రం సత్సంగం నిర్వహించిన తర్వాత స్థానిక అభ్యాసీలచే నిర్వహించబడిన వయోలిన్ మరియు సితార సంగీతాన్ని విన్నారు. తర్వాత కాటేజీకివెళ్ళి అక్కడున్న వలంటీర్లను కలుసుకున్నారు. రాత్రి భోజనాన్ని అక్కడే నున్న అభ్యాసీలతో చేశారు. భోజనానంతరం పిల్లలు కొన్ని నాటికలను ప్రదర్శించారు. వాతావరణమంతా దివ్యప్రేమతో పూర్తిగా నిండి ఉంది.



### ఢిల్లీ

మాస్టరుగారు మే 18వ తేదీన జైపూర్ నుండి ఢిల్లీకి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి ఆరోజు మధ్యాహ్నం జోనల్ ఆశ్రమానికి చేరుకున్నారు. వారు చాలా సంతోషంగా కనిపించారు. ఒక అభ్యాసి మాస్టరును వారి కాటేజీలో ఉండడానికి అనుమతి కోరగా వారు “నేను నిన్ను అనుమతించలేను. అది స్థానిక యాజమాన్యం మీద ఆధారపడి ఉంటుంది. నేను వారి అనుమతితోనే లోనికి వచ్చాను” అని అన్నారు. వారు ఇంకా ఇలా అన్నారు “ఎవరైనా సిఫార్స్ చేస్తే నువ్వు వెళ్ళడానికి ఇది పాత రామ చంద్ర మిషన్ కాదు” అని అన్నారు.



మాస్టరు సాయంత్రం గం. 6-00లకు నిర్వహించిన సత్సంగానికి సుమారు 1000మంది అభ్యాసీలు హాజరైనారు. మాస్టరు గార్డెన్‌లో కూర్చున్నారు. అక్కడ పూర్తి ప్రశాంతత నిండి ఉన్నది. అది మాటలలో వర్ణించలేనిది. మాస్టరు కాటేజీలోనికి వెళ్తుండగా ఒక అమ్మాయి తనకు కావల్సిన కోర్సుకు అడ్మిషన్ దొరకలేదని చెప్పగా ఇలా అన్నారు “ఇంకొక మార్గాన్ని ప్రయత్నించు. బాబూజీగారు తరచు ఏమనేవారంటే ప్రకృతి ఒక ద్వారాన్ని మూసేస్తే మరొక ద్వారాన్ని తెరుస్తుంది” మాస్టరు రాత్రి భోజనానంతరం సో॥ సుధీర్ ఇంటికి వెళ్ళారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
మాస్టరుగారి పర్యటనలు
జూలై 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 4

## అంబాల



మాస్టరు మే 22వ తేదీన మధ్యాహ్నం గం. 12-30 ని॥లకు అంబాల చేరుకున్నారు. సాయంత్రం స్వల్ప విశ్రాంతి తర్వాత ఆశ్రమ స్థలానికి చేరుకుని, ఆశ్రమ స్థలాన్ని చూసి సంతోషించి, అక్కడ చేసిన మంచి పనిని మెచ్చుకున్నారు. మే 23వ తేదీన మాస్టరు ఆశ్రమస్థలంలో పంజాబు మరియు హర్యానా నుండి వచ్చిన దాదాపు 400 అభ్యాసీలకు సత్సంగం నిర్వహించారు. వారి సమక్షంలో అందరి అభ్యాసీలలోను సంతోషానందాలు నింపబడినాయి. స్వల్ప విశ్రాంతి తర్వాత అదే రోజు మధ్యాహ్నం గం. 12-30 ని॥లకు లూథియానాకు బయలుదేరారు.


## లూథియానా

స్వల్ప విశ్రాంతి తర్వాత మాస్టరు లూథియానాకు దగ్గరలో నున్న లాల్టోకలాన్ అనే గ్రామంలోని ఆశ్రమ స్థలాన్ని సందర్శించారు. మాస్టరు గారు వారి అద్భుతమైన శైలిలో అభ్యాసీలపైన ఛలోక్తులు కురిపించారు. వారు ఆశ్రమ నిర్మాణపు ప్రణాళికను వీక్షించి, నిర్దేశాలనిచ్చారు. మర్నాడు ఉదయం ఆశ్రమస్థలం వద్ద భూమిపూజ నిర్వహించి, ఎంతో దూరప్రాంతాలనుండి వచ్చిన అభ్యాసీల నుద్దేశించి హిందీలో ప్రసంగించారు. అభ్యాసీలను ప్రోత్సహిస్తూ వారు హృదయము నుండి ఆలోచించాలని, వ్యక్తులను హృదయంతోనే గుర్తించాలని అన్నారు. హృదయాన్ని దేవునితో సమానముగా పరిగణిస్తూ రెండు హృదయాల కలయిక దైవంతో ఏకత్వాన్ని స్థాపించడమేనని వారన్నారు. వారు అభ్యాసములోని విశిష్టతను స్పష్టీకరించారు. వారు ఐకమత్యాన్ని మరియు సౌభ్రాతృత్వం కొరకు పిలుపునిచ్చారు. పంజాబ్ యెడల వారికున్న ప్రత్యేక ప్రేమను వ్యక్తపరుస్తూ, వారు ఈ సన్మార్గములోనికి రావడానికి ఒక సిక్కు స్నేహితుడి ప్రమేయం ఉందని అన్నారు. పంజాబు ప్రపంచములోనే ఒక ప్రత్యేక స్థానాన్ని సృష్టించిందని తెలిపారు. అది భారతదేశానికే ఒక గుర్తింపు అన్నారు. వారు లూథియానా సెంటరు "సర్వధర్మ సంభవ్" అనే ఆశయాన్ని నెరవేరుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. స్వల్ప విశ్రాంతి తర్వాత తన పర్యటనలో తదుపరి గమ్యమైన జలంధర్‌కు బయలుదేరారు.

## జలంధర్



మాస్టరు మే 24వ తేదీ మధ్యాహ్నం గం. 1-00కు జలంధర్ చేరుకుని అక్కడ ఉన్న అభ్యాసీలందరికీ సిట్టింగ్ ఇచ్చారు. అక్కడకు సుమారు 100 మంది అభ్యాసీలు చేరారు. వియన్నాలోని సిక్కు ప్రబోధకుడి హత్య కారణంగా జలంధర్‌లో కర్ఫ్యూ విధించారు. అందువల్ల సెంటర్ ఇన్‌ఛార్జ్ సోదరి స్వర్ణ మెహ్రాతో సహా 120మంది అభ్యాసీలు ఆశ్రమంలోనే ఉండిపోయారు. చుట్టుప్రక్కల ఉన్న కైరా మజ్రా అనే గ్రామ నివాసులు అభ్యాసీలకు అన్నపానీయాలను సమకూర్చి 3 రోజులు ఆదుకున్నారు. మే 27వ తేదీన మాస్టరు సెంటర్ ఇన్‌ఛార్జి నివాసమందు సత్సంగాన్ని నిర్వహించారు. ఈ ప్రదేశంలోనే ప్రతి ఆదివారం సత్సంగం నిర్వహించబడుతుంది. మే 28వ తేదీన కొన్ని గంటలపాటు కర్ఫ్యూని సడలించగా మాస్టరు, తన పలంపూర్ ప్రయాణాన్ని రద్దు చేసుకుని చండీఘర్ ప్రయాణమైనారు.



## చండీఘర్

సాయంత్రం గం. 5-00ల సమయంలో మాస్టరు పంచకులలోనున్న అభ్యాసీలందరికి సిట్టింగ్‌నిచ్చారు. మర్నాడు ఉదయం మే 29వ తేదీన వారు పంచకులలో సెక్టరు-5లో నున్న ఇంద్రధనుష్ ఆడిటోరియం చేరుకుని సత్సంగం నిర్వహించారు. తర్వాత మిషను పనిని పర్యవేక్షించడానికి వెళ్ళారు. వారు మే 30వ తేదీ ఉదయం గం. 7-30ని॥లకు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. సో॥యన్. ప్రకాష్, నిర్వహించిన ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వారా ప్రశిక్షకులు చాలా విషయాలు నేర్చుకున్నారు.

## ఢిల్లీ



మాస్టరు మే 30వ తేదీ మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్నారు. మే 31వ తేదీ ఉదయం గం. 7-15 ని॥ జోనల్ ఆశ్రమాన్ని చేరుకొని సత్సంగాన్ని నిర్వహించారు. కుంభవృష్టిగా వర్షం పడుతున్నప్పటికి సుమారు 2500 మంది అభ్యాసీలు సత్సంగానికి హాజరైనారు. చాల దూరప్రాంతమైన ఘజియాబాద్ మరియు ఇతర ప్రాంతాలనుండి కూడా అభ్యాసీలు సత్సంగమునకు సకాలంలో వచ్చారు. 45 ని॥ల సత్సంగం తర్వాత మాస్టరు మాట్లాడుతూ, ఈరోజు ఉదయం గం. 7-30 ని॥లకు ఇంతమంది అభ్యాసీలను చూడడం వారికి చాల సంతోషంగాను ఉత్సాహంగాను ఉన్నదన్నారు. అభ్యాసీలసంఖ్య కన్న నాణ్యత ముఖ్యమని విస్పష్టీకరించారు. సత్సంగానికి ముందు, సత్సంగములోను, సత్సంగము తర్వాత తపనతో కూడిన భావన అభ్యాసీలలో లోపించినదన్నారు. 1975లో మేము ప్రయాణం చేసేటపుడు మాలో నిరంతర స్మరణ ఉండేదని వారు ప్రయాణగమ్యాన్ని చేరేటప్పటికి వారి హృదయాలు బ్రద్దలవుతాయా అన్న భావన కలిగేది. మనమంతా "వారి" పిల్లలమని అందువలన తాను "వారి" ఆలోచనలను మనతో పంచుకున్నానని అన్నారు.

నేటినుండే నేను సాధికారికంగా కొన్ని మార్పులు చేయబోతున్నాను. మనం ఎక్కడ వున్నా సరే, **ఆదివారం సత్సంగము ఉదయం గం. 7-30 ని॥లకు** వుంటుంది. అది హిమాలయాలలోనైనా సరే, అమెరికాలోనైనా సరే, లేక ఎడారిలోనైనా సరే, తప్పనిసరిగా ఉ. 7-30 ని॥లకే సత్సంగానికి ముందు బ్రేక్‌ఫాస్ట్‌కాని, టీ కాని ఏమీ కూడా ఇకపైన అందించబడవు. తొమ్మిది గంటలకు బ్రంచ్ ఇవ్వబడుతుంది. అంటే బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఈ రెంటికి మధ్యస్థమైనది. ఇది సరిపోతుంది. భోజనం పరిమితంగా తక్కువ మోతాదులో పెట్టడం జరుగుతుంది. రెండవసారి వడ్డించడం వుండదు. ఎందుకంటే మీరు ఆశ్రమములలో వున్నంతసేపు మీ ఉనికియొక్క ఉద్దేశము మీ శరీరాన్ని మరియు ఆత్మను కలిపి ఉంచడమే. తద్వారా శరీరానికి ఏమైనా కాని ఆత్మ వికాసం చెందుతుంది. ఇక్కడ మేము ఉన్నది మీకు ఆహారమును ఇవ్వడానికి కాదు. మీరు స్వప్రయత్నంతో దశనియమాలను అనుసరించడం ద్వారా మీ హృదయములోని దివ్యత్వపు సమక్షాన్ని ఉత్తేజపరచడానికి మేము ఇక్కడ ఉన్నాము." పూర్తి ప్రసంగము యొక్క అనువాదం మీకు ఇక్కడ లభ్యమగును. http://www.sahajmarg.org/literature/speeches/change-of-satsangh-timings

## రుద్రపూర్, నౌకుచియాతల్ మరియు సత్కోల్

బ్రంచ్ తర్వాత మాస్టరుగారు, సో॥ సుధీర్ ఇంటికి బయలుదేరారు. రుద్రపూర్‌కి జూన్ 2వ తేదీ సాయంత్రం గం.6−00లకు చేరుకున్న వెంటనే సత్సంగము నిర్వహించారు. 3వ తేదీన ఉదయము గం.7−30 ని॥లకు కాటేజీలో సత్సంగం నిర్వహించి, వారు ఎక్కువ సమయాన్ని కంప్యూటర్ ముందు పనిచేస్తూ గడిపారు. వారు ఉదయం కాసేపు మామిడి చెట్టు క్రింద కూర్చున్నారు. మాస్టరు సాయంకాలం 6 గంటలకు సత్సంగం నిర్వహించారు. సత్సంగం ముందు కంప్యూటర్ దగ్గర పని ముగించుకున్న వెంటనే మాస్టరు ఇలా చెప్పారు. మీరు పనిని నిర్లక్ష్యం చేయనట్లయితే పని మిమ్మల్ని నిర్లక్ష్యం చేయదు. జూన్ 4వ తేదీన మాస్టరు ఉదయం గం.7−30 ని॥లకు సత్సంగం నిర్వహించి బ్రంచ్ తర్వాత, రుద్రపూర్ నుండి బయలుదేరి మధ్యాహ్నానికి నౌకుచియాతల్ చేరి అక్కడ సత్సంగం నిర్వహించారు. కంప్యూటర్ ముందు పని ముగించుకుని మళ్ళీ సాయంత్రం 4 గంటలకు సత్సంగం నిర్వహించారు.

మరుసటి రోజు ఉదయం సత్సంగం నిర్వహించిన తరువాత, వారు చాలా ఆహ్లాదంగా కనిపించారు. మరియు నౌకుచియాతల్‌లో వారి బస ఇంకొక రోజుకు పొడిగించారు. మాస్టరు హై టీకీ సోదరుడు బత్రా ఇంటికి విచ్చేసారు. హోటల్‌కి తిరుగు ప్రయాణంలో సో॥ అదిత్‌దేవ్ ఇంటికి విచ్చేసి ఆయనను ఆశ్చర్యపరిచారు. వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హోటల్ మేనేజర్‌గారి విన్నపం మేరకు ఒక మొక్కను నాటారు. మాస్టరు వారికి ధన్యవాదాలు తెలుపుతూ మరియు వారితో కలసి ఉన్నందుకు హర్షాన్ని వెలిబుచ్చారు.

మరుసటి ఉదయం గం.7−30 ని॥లకు సత్సంగం నిర్వహించారు. రాత్రి ఉరుములతో కూడిన వర్ష దృశ్య విన్యాసాన్ని, తొలగించిన పరదాలగుండా చూసి ఎంతో ఆనందించానని వారన్నారు. ఉదయం చాలా ఆహ్లాదంగా ఉండడంతో మాస్టరు బాల్కనీలో కాసేపు కూర్చున్నారు. వారు సత్కోల్‌కు బయలుదేరి ఉదయం 11 గంటలకు అక్కడికి చేరుకున్నారు. బయట ఉన్న అభ్యాసీలతో సమయం గడిపిన తర్వాత తిరిగి కంప్యూటర్ దగ్గర తమ పని కొనసాగించారు.

సత్కోల్ ఆశ్రమంలో కొత్తగా తయారైన క్యాంటీన్‌ని 7వ తేదీ సాయంత్రం సో॥ అజయ్ భట్టర్ ప్రారంభించారు. ఆశ్రమానికి విచ్చేసిన కొంతమంది సందర్శకులు మాస్టరుగారిని కలవాలని అభిలషించారు. మాస్టరుగారు వారిని లోనికి ఆహ్వానించారు. అటు పిమ్మట జరిగిన సంభాషణను గమనించి గ్రహించడం ఒక గొప్ప అనుభూతి. మాస్టరు వారికి ఆయన గదిలోనే ఆతిథ్యం ఇచ్చారు. వారు అక్కడినుండి వెళ్ళేముందు 'సహజ మార్గానికి స్వాగతం' మరియు 'రియాలిటీ ఎట్ డాన్' పుస్తకాలను ఆశీస్సులుగా స్వీకరించి వెనుదిరిగారు.


సత్కోల్

8వ తేదీన మాస్టరుగారు ప్రశిక్షకుల సదస్సును ఒక ప్రసంగం మరియు ఒక సిట్టింగ్‌తో ప్రారంభించారు. సదస్సులో పాల్గొన్న వారందరూ మాస్టర్‌గారితో కలిసి తీసుకున్న ఫోటోతో సదస్సు ముగిసింది.

ఒక నెలగా గర్వాల్ హిమాలయాల్లో ప్రయాణిస్తూ ఉన్న డెహ్రాడూన్ ప్రాంతానికి చెందిన ఒక బృందాన్ని మాస్టరు కలిసారు. ఈ బృందం విజయవంతంగా ఆ ప్రాంతంలో ఎక్కడైతే సహజమార్గం ఇప్పటివరకూ లేదో అక్కడ వందకి పైగా అభ్యాసీలను పరిచయం చేసింది. ఆ ప్రాంతంలోని వారి చొరవను చూసి ఆయన చాలా సంతోషించారు.


రుద్రాపూర్


షాజహాన్‌పూర్


ఫతేఘర్


కాన్పూర్

10వ తేదీన ఉదయం సత్సంగం నిర్వహించారు. మాస్టర్ సందర్శకులు మరియు అభ్యాసీల కోసం తమ విశ్రాంతి సమయాన్ని వదలి అందరికీ అందుబాటులో ఉన్నారు. బాబూజీ నిలయం వద్ద అందరితో కలిసి హై టీ తీసుకున్నారు. 11వ తేదీన రుద్రపూర్‌కి ప్రయాణమయ్యారు. మార్గ మధ్యన హల్ద్వానీ సెంటర్ ధ్యానమందిరం కోసం ప్రతిపాదించబడిన స్థలాన్ని పర్యవేక్షించారు. మాస్టరు అందరితో కలిసి ఆరుబయట భోజనం చేశారు.

13వ తేదీన ఉదయం సత్సంగం తర్వాత 9 గంటలకు షాజహాన్‌పూర్‌కి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరారు. టీ కోసం బరేలీలో కాసేపు ఆగారు. షాజహాన్‌పూర్‌కి ఒంటి గంట కల్లా చేరారు. మాస్టరు సాయంకాలం మరియు మరుసటిరోజు ఉదయం సత్సంగం నిర్వహించారు. వారు ఆరోజంతా ప్రాంతీయ కేంద్రాలనుండి వచ్చిన అభ్యాసీలతో తీరిక లేకుండా గడిపారు. సాయంకాలం సత్సంగం నిర్వహించి భోజనం తర్వాత ఆ రాత్రి ఉండటానికి సో॥ గోపాల్ అగర్వాల్ ఇంటికి బయలుదేరారు.

15వ తేదీన ఉదయం 8 గంటలకు ఫతేఘర్‌కి బయలుదేరారు. లాలాజీ మెమోరియల్ ఆశ్రమము నిర్మించడానికై కొత్తగా కొనుగోలు చేసిన ఆరు ఎకరాల స్థలం వద్ద సాయంకాలం 5 గంటలకు సత్సంగం నిర్వహించారు. లాలాజీ మహరాజ్ సమాధి స్థల్‌ను కూడా సందర్శించారు. కాన్పూర్‌కి 16వ తేదీన ఉదయం గం.7−45 ని॥లకు బయలుదేరారు.

# కొత్త ప్రచురణలు

## ఏప్రిల్ 30వ తేదీన విడుదలైన DVD లు




**Appreciating in Yourself What Sahaj Marg Is** - 2006, డిసెంబర్‌లో బెంగుళూరులో నిర్వహించిన రెండవ CREST శిక్షణా కార్యక్రమం సందర్భంగా CRESTలో మాస్టరు ఇచ్చిన స్వాగతోపన్యాసం మరియు ముగింపు ఉపన్యాసములు ఇందులో ఉన్నాయి.




**Be with Him**

2008 రష్యా పర్యటనలో మాస్టర్ మాస్కోలో ఇచ్చిన "Accept Suffering" మరియు "Be with Him" అను శీర్షికలు గల రెండు ఉపన్యాసములు ఈ DVD లో ఉన్నాయి.




**Visions & Expressions**

Visions & Expressions అన్న అంశంపై 2006లో CREST శిక్షణా కార్యక్రమాల సమావేశాల చర్చల అనంతరం మాస్టర్ జరిపిన చర్చలు Women Must Evoke Love – స్త్రీల పాత్ర, ప్రేమలపై ఇచ్చిన సందేశం.




**Love is God**

Love is God -2006లో చెక్ రిపబ్లిక్, ప్రేగ్‌లో ఇచ్చిన సందేశం.

"Embrace Spirituality Totally" 2008 క్లీవ్‌ల్యాండ్ USA లో జరిగిన పూజ్య బాబూజీ మహరాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా, ముందుగా రికార్డు చేయ బడిన మాస్టర్ సందేశం.




**Fulfilling Nature's Purpose**

'Fulfilling Nature's Purpose', బసంత్ ఉత్సవం మాస్టర్‌గారి జన్మ దినోత్సవం సందర్భంగా 23 జూలై 2007లో మాస్టర్‌గారిచ్చిన సందేశం. దీనిలో 'Sahaj Marg is the Water of Life' అనే అంశంపై వివరించబడింది.

## ఆడియో CD's



**'He, the Hookah and I - The Hubble Bubble'** - MP3 CD.

ఇందులో 2008 లో విడుదలైన 5 DVD సెట్‌ల ఆడియో ట్రాక్లు ఉన్నవి.

# ప్రకటనలు

## సత్ఖోల్ దరఖాస్తులు

2009 (బ్యాచ్ 272 నుండి 281 వరకూ) సత్ఖోల్ శీతాకాలపు బ్యాచ్‌లకు గాను ఆన్‌లైన్ దరఖాస్తులు ఇప్పుడు లభ్యమవుతున్నాయని తెలుపుటకు మేము ఎంతగానో సంతోషిస్తున్నాము.

http://www.srcm.info/satkhol/satkhol_home.htm

ప్రకటించిన బ్యాచ్‌లకు తప్ప మిగతా వాటికి దరఖాస్తు చేయుటకు ఎంత మాత్రమూ వీలు కాదు. ముందుగా వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

దరఖాస్తును పూర్తి చేయు ముందుగా ఇవ్వబడిన సూచనలను దయచేసి గమనించగలరు.

ఇంటర్నెట్ సౌకర్యం లేనివారు వారి ప్రశిక్షకులను సహాయం కొరకై సంప్రదించగలరు. మీరు సమాచారం కొరకు సత్ఖోల్ ఆశ్రమమును 044 2252 1099 లేదా 044 4217 1111 ext.218 నెంబర్ల వద్ద ఉదయం 10 గంటల నుండి 12 గంటల నడుమ లేదా మధ్యాహ్నం 3 గంటలనుండి 4130 ని॥లకు సంప్రదించవచ్చును.

## మాస్టర్‌గారి జన్మదిన ఉత్సవములు - జూలై 24, 2009


మాస్టర్‌గారి జన్మదిన ఉత్సవాల కొరకై DJ పార్కునందు నిరంతరంగా పనులు సిద్ధం చేయబడుతున్నవి. వారాంతములలో వేరు వేరు సెంటర్లనుండి వచ్చిన వాలంటీర్లు ఈ పనిలో పాల్గొంటున్నారు.

మిగతా రోజుల్లో కూడా పని కొనసాగుటకు ఎక్కువమంది వాలంటీర్ల అవసరం అక్కడ ఉంది. ఎవరైతే ఈ కార్యక్రమాల్లో పని చేయదలచుకున్నారో వారిని ఆహ్వానిస్తున్నాం. సో॥ M.M. ధనుమూర్తిని కలిసి వారి ప్రయాణ ఏర్పాట్లను ప్రణాళికను వేసుకోగలరు.

094875 64808 petalbloom@vsnl.net



## పుస్తకములు




**Role of the Master in Human Evolution (హిందీ)**

'Role of the Master in Human Evolution' నందు జూన్ 28 నుండి జూలై 13, 1986న యూరప్ (వొరఫ్, మ్యూనిచ్, పారిస్ మరియు మార్సైలిస్)లో జరిగిన సహజమార్గ సెమినార్స్.




**Whispers from the Brighter World - A Second Revelation**


ఇది ఒక ప్రత్యేక సేకరణల సంపుటి. ఇది లెదర్ బౌండ్‌తో ప్రత్యేకమైన పేపర్‌పై ముద్రించబడినది. దీనిని 2009 ఏప్రిల్ 30న విడుదల చేశారు. ఈ పుస్తకము నందు పూజ్య బాబూజీ ఒక మాధ్యమం ద్వారా పంపిన సందేశములు ఉన్నాయి.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జూలై 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 4

# పూజ్య బాబూజీ మహరాజ్‌గారి జన్మదిన వేడుకలు







ఏప్రియల్ 28వ తేదీన మాస్టరు **వడోదర** (గుజరాత్) పూజ్య బాబూజీ మహరాజ్ జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి విచ్చేశారు. 29వ తేదీన క్రొత్త MP3 మరియు DVD లను సో॥ కమలేష్ పటేల్ ఆవిష్కరించారు. తదుపరి సో॥ గురుప్రీత్ భజనలను ఆలపించారు. 30వ తేదీన పవిత్ర వాతావరణంలో 2800 మంది డెలిగేట్స్ అక్కడి ధ్యానమందిరములో సమావేశమైనారు. మాస్టరు ఉ.6-30 ని॥లకు సత్సంగం నిర్వహించారు. సోదరి డయానా వేకాట్ "Whispers from the Brighter World"- 2వ సంపుటిని ఆవిష్కరించారు. ఆమె ఉద్వేగపూరిత ప్రసంగంలో విస్పర్స్ ప్రథమ సంపుటి పట్ల తన మొదటి పరిచయాన్ని బహిర్గతం చేశారు. మాస్టరుగారు 8 వివాహాలను నిర్వహించిన తర్వాత వారికి ప్రియమైన భజనలను సోదరి రంజనా మెహతా ఆలపించారు. ఈ ప్రత్యేక సందర్భంగా పూజ్య బాబూజీ స్మృతిచిహ్నంగా అరుదైన వారి ఫోటోలను ప్రదర్శించారు. హైదరాబాద్‌నుండి వచ్చిన సోదరి కె. సౌమ్య అభినయించిన మంత్రముగ్ధమైన నృత్యప్రదర్శనతో ఆరోజు ముగిసింది.

మే 1వ తేదీన సో॥ పి.ఆర్.కృష్ణ “మాస్టరును అంతర్లీనం చేసుకోవడం ఎలా?” అనే అంశంమీద మాట్లాడారు. హృదయాన్ని, మనలో సమాధి చేయబడ్డ అంధకారభూయిష్టమైన భూగర్భ చెరసాలగా అభివర్ణిస్తూ, మన మాస్టరులాంటి అద్భుతమైన వ్యక్తిని స్వీకరించడానికి ఈ హృదయం అనువు కానిదని వారన్నారు. మాస్టరుగారు అనేకసార్లు ఉదహరించినట్లుగా ఈ చీకటిని పారద్రోలడానికి ఏకైక మార్గం ఒక క్రొవ్వొత్తిని వెలిగించడమే అని వారన్నారు. వారు అభ్యాసీలందరికి మాస్టరు చేయుచున్న పనిలో పాలుపంచుకుంటూ వారిచ్చిన ప్రాణాహుతిని స్వీకరించడానికి సహకరిస్తూ మాస్టరులాగ తయారుకావాలని అభ్యర్థించారు. మాస్టరు మే 4వ తేదీన చెన్నై బయలుదేరి వెళ్ళారు.

పూజ్య బాబూజీ మహరాజ్ జన్మదిన వేడుకలు దేశంలోని అన్ని కేంద్రాలలోను జరుపుకున్నారు.

**లక్నో**లో ఈ వేడుకలను 3 రోజులు అనగా ఏప్రియల్ 29 నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించారు. 500 మందికి పైగా అభ్యాసీలు పాల్గొన్న ఈ వేడుకలో ఉదయం, సాయంత్రం సత్సంగాలతో పాటు మాస్టరుగారి ఉపన్యాసాలతో కూడిన చిత్ర ప్రదర్శనలు, మిషన్ సాహిత్యపఠనం జరిగాయి.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని **బలియ** సెంటర్లో 30వ తేదీన ఫుల్‌డే ప్రోగ్రాంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో భజనలు, మాస్టరు ప్రసంగాలను చదవడం మరియు ఉదయం సత్సంగములు నిర్వహించారు.

**జోధ్‌పూర్** సెంటర్లోని వేడుకలకు సుమారు 300 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సెంటర్లో పిల్లలకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అభ్యాసీలు మాస్టరు బాబూజీని మొదటిసారి కలిసిన అనుభవన్నాధారంగా ఒక నాటికను ప్రదర్శించారు.

**ఒరిస్సా**లోని వివిధ సెంటర్లలో ఈ వేడుకను ఒకరోజు వేడుకగా నిర్వహించారు. రూర్కెలాలో నిర్వహించిన ఫుల్‌డే కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి పాల్గొన్నారు. దీనిలో భాగంగా వారు మాస్టరు కొత్తగా యిచ్చిన ఉపన్యాసాలను అభ్యాసీలతో పంచుకున్నారు.

**ఢిల్లీ** సెంటరువారు ఈ వేడుకను ఫుల్‌డే కార్యక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మూడు సమావేశాలు (Sesions) గా నిర్వహించారు. మొదటి సమావేశంలో పూజ్య బాబూజీ ఉపన్యాసాలను చదవడం, భజనలు పాడడం, మరియు చిన్న నాటికను ప్రదర్శించడం చేసారు. రెండవ సమావేశంలో పూజ్య బాబూజీ వీడియో ప్రదర్శన, ఆఖరి సమావేశంలో పిల్లల ప్రోగ్రాంలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్, **హైదరాబాద్**లోని తూముకుంట జోనల్ ఆశ్రమంలో ఈ వేడుకను ఫుల్‌డే ప్రోగ్రాంగా నిర్వహించారు. సుమారు 2000 మంది అభ్యాసీలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన కార్యక్రమాలన్నీ “బాబూజీ మహరాజ్ గురించి నా మాస్టరు నాకు ఏమి బోధించారు” అనే అంశాన్ని ఆధారంగా తీసుకుని జరిగాయి. ఈ వేడుకలో భాగంగా వీడియో ప్రదర్శన, సామూహిక చర్చా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతివారు నిరంతర స్మరణలో ఉండడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నారు.

**తిరుప్పూర్** కేంద్రం ఒకరోజు కార్యక్రమంలో భాగంగా పూజ్య బాబూజీ జీవితంపై ఒక స్లైడ్ షో మరియు ఎంతోకాలంగా మిషన్‌లో ఉన్న అభ్యాసీల యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగాయి.

**అనిమెల** - ఆంధ్రప్రదేశ్, బాబూజీ మహరాజ్ - 111వ జన్మదిన వేడుకలతో ఈ సెంటరులో సత్సంగములను నిర్వహించడం మొదలుపెట్టారు. చుట్టుప్రక్కల వివిధ సెంటర్లనుండి అభ్యాసీలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా “మాస్టరుగారి పైన అంతులేని ప్రేమను వృద్ధి చేయుట ఎలాగ” అనే అంశంపైన ముఖాముఖీ సమావేశాన్ని నిర్వహించారు.







# శిక్షణా కార్యక్రమములు మరియు వర్క్‌షాప్‌లు

సహజ మార్గం పట్ల అభ్యాసీల అవగాహనను పెంపొందించుట కొరకు గత రెండు నెలలుగా కొన్ని కేంద్రాలు సమావేశములు మరియు వర్క్‌షాపులు నిర్వహించాయి. అభ్యాసీలను ఒక్కటిగా కలిపి, వారు తమ సాధనను క్రమబద్ధం చేసుకొనుటయే కాక, వారు మిషన్ కార్యక్రమాలలో ఉత్సాహముతో పాల్గొనుటకు ఈ సమావేశాలు సహాయపడ్డాయి

**'మనం ఇక్కడ ఎందుకు ఉన్నాం?'** అనే అంశంపై ఏప్రియల్ 19న **జోధ్‌పూర్** సెంటర్‌లో ఒక రోజు యువత శిక్షణా కార్యక్రమం జరిగింది. దానికి దాదాపు 100 మంది అభ్యాసీలు హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమం అంతటినీ అక్కడ ఉన్న అధ్యాపక బృందం సరిపడా శిక్షణా పరికరములు, దృశ్య చిత్రాల సహాయంతో నిర్వహించారు. మాస్టరుగారి CD లు "కాల్ ఆఫ్ ద హిమాలయాస్" మరియు సత్కోల్‌లోని సందేశాలను కూడా వారికి చూపడం జరిగింది. సాధన యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొన్నవారు ఇతరులకు వివరిస్తూ ఉండడం, చూసిన వారికి ఈ కార్యక్రమం నుండి వారెంతో లబ్ధి పొందారన్న భావన కలిగింది.

**ఇండోర్** సెంటర్ ఐడియా సెల్యులార్ నందు మే 19న **"మనస్సు నియంత్రణ ద్వారా వత్తిడిని ఎదుర్కొను కళ"** అను అంశంపై (Art of Managing Stress by regulation of mind) ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. సో॥ మున్‌ద్రా రావేర్కర్ మరియు అగర్వాల్‌లు సహజ మార్గాన్ని శ్రోతలకు పరిచయం చేశారు. సాధనను ప్రారంభించడానికి ఉత్సాహం చూపినవారికి పరిచయాత్మక సిట్టింగ్‌లను ఏర్పాటుచేయటం జరిగింది.

**ఫుల్‌డే ప్రోగ్రామ్** **పట్టాంబి** సెంటర్ కేరళ నందు మే 24, 2009 న నిర్వహించారు. మాలంపురూ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ సో॥ రవీంద్రనాథన్ మరియు పాలక్కాడ్ సెంటర్ ఇన్‌ఛార్జి సో॥ మోహన్‌దాస్‌లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు సహజ మార్గంలోని అనేక అంశాలపై చర్చ జరుపగా "మాస్టరు పట్ల ప్రేమ" మరియు తదుపరి ఈ ప్రేమ భక్తిగా మారడం వంటి అంశాలపై విస్పష్టీకరించారు.

**అభ్యాసీలకు శిక్షణ:** **ముంబై** సెంటరు నందు మే 24వ తేదీన 3 గం॥ నిడివిగల నూతన అభ్యాసీలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. వక్తలు 3M ల ప్రాధాన్యత, నిత్య సాధన మరియు వారి వ్యక్తిగత అనుభవాలపై మాట్లాడారు. పెద్దవారి సహాయ సలహాలతో కూడిన ముఖాముఖీ కార్యక్రమం ద్వారా నూతన అభ్యాసీలు లబ్ధి పొందారు. దీనికి ముందుగా హాజి అలీలోని ఒక అభ్యాసీ ఇంటిలో నిర్వహించిన సమావేశంలో క్రొత్తగా చేరిన 25 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

ఏ.పి. బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ఎ.పి.బి.ఐ.ఆర్.ఇ.డి.) వారు **హైదరాబాద్**‌లో మే 30, 2009న, **"జీవితంలో నైతిక విలువలు మరియు సక్రమ జీవనానికై ధ్యానం యొక్క ప్రాముఖ్యత"** (Moral Values in Life and Importance of Meditation for Better Living) అను అంశంపై ఒక ఓపెన్ హౌస్‌ను నిర్వహించారు. శిక్షణను అభ్యసించు వారు అంతేకాక అధ్యాపక సిబ్బంది ఈ కార్యక్రమం నందు తామూ ఒక భాగమైనందుకు హర్షం వెలిబుచ్చారు.

**దీవస్** మధ్యప్రదేశ్‌నందు జూన్ 12-14 తేదీలలో "ధ్యానం ద్వారా స్వయం అభివృద్ధి" అను అంశంపై కార్యక్రమాన్ని చేపట్టగా ప్రభుత్వ అధికారులు మరియు కార్పొరేటివ్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా దాదాపు 60 మంది అభిలాషులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు పరిచయాత్మక రెండవ సిట్టింగ్‌ను తీసుకున్న తరువాత "ధ్యానం-సహజమార్గ పద్ధతి" పై ప్రసంగం, సాధన ముఖ్యాంశంగా ఒక ప్రత్యేక కార్యక్రమమును వారి కొరకై చేపట్టారు. చివరిరోజు పరిచయాత్మక సిట్టింగులు పూర్తయిన వారందరికి ఒక సత్సంగం నిర్వహించడమైనది. తరువాత "వారు, హుక్కా మరియు నేను" సిరీస్ నుండి, "సహనం" అను శీర్షిక గల DVD ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరూ ఎంతో నేర్చుకున్నామన్న అనుభూతిని వ్యక్తపరిచారు.

జోధ్‌పూర్



హైదరాబాద్



దీవస్



# దక్షిణ కర్ణాటకలోని నూతన కేంద్రం

దక్షిణ కర్ణాటక నందు సి.ఎన్.హళ్ళి మరియు హులియార్ సెంటర్లు ఈ మధ్యకాలంలో అభివృద్ధి చెందాయి. సహజమార్గంలో చేరి 40కి.మీ. దూరాన గల టిప్‌టూర్ ఆశ్రమం నందు సత్సంగానికి హాజరవుతున్న ఒక అభ్యాసీ జంటతో హులియార్‌లో ఇది ప్రారంభమైనది. ఈ జంట చెన్నైలో మాస్టరుగారి సమక్షంలో రెండు రోజులు గడిపినప్పుడు సహజ మార్గం పట్ల వారి దృక్పథం మారింది. వెంటనే అతి తక్కువ సమయంలోనే ఆ దంపతులు వారి B.Ed. కాలేజీనందు నిర్వహించిన VBSE కార్యక్రమాన్ని విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో చక్కగా స్వీకరించారు. కార్యక్రమం చివరగా సహజమార్గంలోనికి తొంగిచూడగల ఒక చిన్న అంశాన్ని కూడా నిర్వహించడం జరిగింది.

దాని ద్వారా ప్రేరణ పొందిన విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఒక వారం తరువాత పూర్తి స్థాయి ఓపెన్‌హౌస్‌ను నిర్వహించగా, అత్యధికమైన స్పందన కలిగి సుమారు 60 మంది సాధన ప్రారంభించుటకై ఉత్సాహం చూపారు. పరిచయాత్మక సిట్టింగులు ప్రారంభించే ముందుగా వారందరినీ కొంత మిషన్ సాహిత్యాన్ని చదువవలసిందిగా కోరడమైనది. మూడువారాల తరువాత సహజ మార్గ పద్ధతిని కూలంకషంగా వివరిస్తూ మరొక కార్యక్రమం జరిగింది. సాధనను చేపట్టాలన్న దృఢనిశ్చయంతో ఉన్నవారికి ఈ కార్యక్రమం ఎంతో అనుకూలంగా ఉంది. కాలేజీనుండి సుమారు 40 మంది విద్యార్థులు, అధ్యాపకులు మరియు 10మంది స్థానికులు సహజ మార్గంలో చేరడమైనది. వారందరికీ క్రమం తప్పకుండా సిట్టింగులు అందజేయడం కోసం వారాంతాలలో ప్రశిక్షకులు బెంగుళూరునుండి వస్తున్నారు.

కొన్ని వారాల అనంతరం హులియార్‌లోని (సి.ఎన్. హళ్ళి నుండి 25 కి.మీ. దూరం) కొందరు వ్యక్తులు కూడా సాధన ప్రారంభానికై ఉత్సాహం కనబరిచారు. ముగ్గురు నలుగురు చొప్పున విభాగాల వారీగా పరిచయాత్మక సిట్టింగులను వారాంతాలలో వారికి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఈ సెంటరులో దాదాపు 20 మంది అభ్యాసీలు ఉన్నారు.

నెల తరువాత ఆ అభ్యాసీల కొరకై టిప్‌టూర్ ఆశ్రమంలో 'New Entrants Program' నిర్వహించారు. సాధనలోని అన్ని అంశాల పట్ల సక్రమ అవగాహన మరియు చిన్న చిన్న విభాగాలుగా ఏర్పడి అభ్యాసీల మధ్య వారి అభిప్రాయాలను వ్యక్తపరిచి, చర్చించుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగింది. మాస్టరుగారి ప్రాధాన్యత మరియు భండారాలకు హాజరు కావలసిన ఆవశ్యకతలను అందరితో పంచుకొనగా వారిలో కొందరు తిరుపూరు ఉత్సవాలకు హాజరవడానికి ప్రేరణ చెందారు.

ఈ హృదయాల నందనవనాన్ని ఎప్పటికీ విస్తరించేందుకు వారు చేసే నిరంతర నిర్విరామ కృషికి, ఎంతో సహజంగా అభివృద్ధి చెందిన ఈ కేంద్రాలే ఉదాహరణ.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమములు
జూలై 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 4

## రేడియోనందు సహజమార్గం

"ఈరోడ్" సెంటరుకు చెందిన ప్రశిక్షకులు "మన తోడు పేసువం" (మన మనసు మాట-Speak our mind) అని పిలువబడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది తుడుపాతిలోని సెన్‌గుంటర్ ఇంజనీరింగ్ కాలేజి వారు నడుపుతున్న ముకిల్ ఎఫ్ ఎమ్ అనే కమ్యూనిటీ రేడియో వారు ప్రసారం చేయు రేడియో కార్యక్రమం. ధ్యానం యొక్క ఆవశ్యకతను అందరికీ అందచేయాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రజలకు ఇది చేరాలని ఒక క్రొత్త తరహాగా మన మిషన్‌వారు చేపట్టిన ప్రయత్నం ఇది. గత ఆరు మాసాలుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో "సహజ మార్గ సాధన" లోని ప్రాథమిక అంశాలను ప్రశిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈరోడ్ చుట్టుప్రక్కల 10 కి.మీ. వ్యాసంలోగల ముకిల్ ఎఫ్ ఎమ్ శ్రోతలు ఎంతో చక్కగా గ్రహించారు.



## ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమము (పి.టి.పి.)

చెన్నై, జైపూర్, చండీఘర్ మరియు సత్నోల్‌లో పి.టి.పి.లు నిర్వహించగా ఈ జోన్‌లకు చెందిన ప్రశిక్షకులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి, మాస్టరుగారి సాన్నిధ్యంలో గడపగల అవకాశం లభించినందుకు ఎంతో స్ఫూర్తిదాయకం అయ్యింది.

ఈ సదస్సులో అన్ని కార్యక్రమములు ఉత్సాహభరితమైన చర్చలతో కొనసాగినవి. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అన్ని అంశాలను నిర్మొహమాటంగా విశాల హృదయులై స్వీకరించారు. బోధనా పద్ధతి సున్నితంగా, అవగాహనతో మరియు దాదాపుగా బోధించకుండా నేర్చుకోవడం అన్నట్లుగా నిర్బంధం లేకుండా సాగింది. ఈ కార్యక్రమాల ఫలితంగా ప్రశిక్షకులు ఇతరులను సరిదిద్దవలెననే సాధారణ వైఖరికి ప్రతికూలంగా, వ్యక్తిగతంగా తమలో రావలసిన మార్పులు మరియు సరిదిద్దుకోవలసిన అంశాలపై దృష్టి సారించవలసిన అవసరాన్ని గ్రహించారు.

ఈ కార్యక్రమం ప్రశిక్షకుని జీవితం, వారి పని, మాస్టరుగారితో వారి సంబంధం అన్న అంశాలపై కేంద్రీకృతమై ఉంది.



## జమ్మూ-కాశ్మీర్ డైరీ

జమ్ము మరియు కాశ్మీర్‌లోని "శ్రీ రామ చంద్ర మిషన్" రిజిస్టర్ అయ్యింది అని మాస్టరుకి మెయిల్ పంపగా "అమోఘమైన పని జరిగింది" అని వారు స్పందించారు. ఎందుకంటే J&Kలోని SRCM, మిషన్‌యొక్క కార్యక్రమాలను మున్ముందు కొనసాగించడానికి ఆర్టికల్ 370 ప్రకారం రిజిస్టర్ కావలసిన అవసరం ఉన్నది.

ఈ రాష్ట్రంలోని కట్టుదిట్టమైన భద్రతా న్యాయసూత్రాల కారణంగా ఈ రిజిస్ట్రేషన్ పద్ధతి కష్టతరమై, పూర్తి కావడానికి దాదాపు మూడు సంవత్సరాలు పట్టింది.

జమ్ము సెంటర్ నుండి 14 మంది సభ్యులు గల బృందం ఏప్రియల్ 1వ తేది 2009న మాస్టరును కలుసుకుని జమ్ము రాష్ట్రం యొక్క శ్రీ రామ చంద్ర మిషన్ రిజిస్ట్రేషన్ పత్రములను వారికి అందచేశారు.

మాస్టరు ఆ పత్రాలను చూసి ఎంతో సంతోషంతో 'ఇది ఒక చారిత్రాత్మక క్షణం' అవును కదా? అని వ్యాఖ్యానించారు. మాస్టరు 3 సిట్టింగులు ఇచ్చి, అక్కడ వున్న అభ్యాసీలనందరినీ తన కాటేజ్‌లో మధ్యాహ్న భోజనానికి కూడా ఆహ్వానించారు.

జమ్ము సెంటరులో 300 మంది అభ్యాసీలు నమోదై ఉన్నారని మరియు ఆదివారం సత్సంగానికి సగటున 65 మంది హాజరవుతున్నారని తెలుసుకుని వారు చాలా సంతోషించారు. ఆశ్రమం కొరకై తీసుకున్న 1 ఎకరం స్థలాన్ని మాస్టరుగారికి వారి రానున్న జమ్ము పర్యటనలో సమర్పిస్తారు. ఆ స్థలానికి సమీపంలో ఉన్న అర ఎకరాన్ని కూడా సేకరించమని వారు ఆదేశించారు.



## భువనేశ్వర్ మరియు కటక్‌లకు ఆశ్రమస్థలం

కటక్, భువనేశ్వర్‌లలోని ఒక అభ్యాసీ కుటుంబం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కటక్ మరియు భువనేశ్వర్‌ల మధ్యలో గల 1.3 ఎకరముల స్థలాన్ని ఆశ్రమ నిర్మాణానికై విరాళమిచ్చారు. చెన్నై-కోల్‌కత నేషనల్ హైవేకు సమీపంలో 3.5 కి.మీ. దూరంలో ఈ భూమి కలదు. భువనేశ్వర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు ఏప్రియల్ 17న ఈ స్థలాన్ని రిజిస్టర్ చేశారు. SRCM తరఫున సో॥ ఉమాశంకర్ గిఫ్ట్ డీడ్ (Gift Deed) పై సంతకం చేశారు. పైన నిర్దేశించబడిన స్థలానికి ప్రక్కన గల 6 నుండి 7 ఎకరముల గవర్నమెంట్ కేటిల్ గ్రేజింగ్ భూమిని లీజుకు ఇవ్వవలసినదిగా కోరుతూ ఖుర్దా, జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రాన్ని అందజేయ ప్రతిపాదన కూడా చేయడమైనది. పైన చెప్పబడిన స్థలంలో చక్కని ఆశ్రమాన్ని నిర్మించ తలంచారు.

# చిల్డ్రన్స్ క్యాంప్స్

వేసవి సెలవులు ప్రారంభం కాగానే పిల్లలకు "సమ్మర్ క్యాంప్స్" నిర్వహించుటకు అది సరియైన అవకాశం. సూక్ష్మతరంగా విలువల బోధన అంతేకాక, పిల్లలు చైతన్యంతో నిమగ్నమై ఉండే విధంగా అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగింది.

**అహ్మదాబాద్** సెంటర్‌వారు గత ఏడు సంవత్సరములుగా చేయుచున్న క్రమబద్ధమైన కార్యక్రమములను కొనసాగిస్తూ 2009 జూన్, 5-7 తేదీలలో రెండున్నర రోజుల ఒక క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. గుజరాత్‌లోని వివిధ సెంటర్‌ల నుండి సుమారు 90 మంది పిల్లలు ఈ క్యాంప్‌కు హాజరు అయ్యారు. ఉత్సాహభరితమైన రోల్‌ప్లేలు మరియుక్విజ్ పోటీలలో పాల్గొన్న పిల్లలు ఎంతగానో నేర్చుకున్నారు. "సైన్స్ సిటీ"కి విహారాన్ని కూడా ఈ క్యాంప్‌కు జతచేశారు. "డీప్ సీ" అను చలనచిత్రాన్ని చూచి వారందరూ ఎంతగానో ఆనందించారు. క్యాంప్ దినచర్యలలో ఉదయం యోగ, భోజన వేళలో ప్రార్థన, మరియు సామూహికమైన క్రమశిక్షణ అంతర్భాగమైనవి.

**హైదరాబాద్:** తూముకుంట జోనల్ ఆశ్రమంనందు మే 8-10 తేదీలలో ఒక "రెసిడెన్షియల్ క్యాంప్"ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనేక సెంటర్ల నుండి వచ్చిన పిల్లలు ఉల్లాసంతో, ఉత్సాహంతో క్యాంప్‌లో పాల్గొన్నారు. జూనియర్ కేటగిరీలో 52 మంది (9 నుండి 12 సం॥) మరియు 83 మంది సీనియర్ కేటగిరి (13 నుండి 16 సం॥) వారికి సహాయంగా 15 మంది వలంటీర్లు ఉన్నారు.

"ఆరోగ్యం మరియు ఆరోగ్య సూత్రాలు" పై చూపిన ఒక ప్రజంటేషన్ నందు వారి వారి వయో విభాగాలకు అనుగుణంగా కనీస ఆరోగ్యము, ప్రథమ చికిత్స మరియు పౌష్టికాహారం (పై వయస్సుల వారికి సంబంధితమైన) అను అంశాలను చూపారు. ఈ వర్ణభరితమైన స్లైడ్‌లను వీక్షించిన వారందరూ వాటిని ఎంతో చక్కగా స్వీకరించారు. పిల్లలురాత్రి భోజనానంతరం, నిద్రకుపక్రమించు ముందుగా ప్రశాంత ఆశ్రమ వాతావరణంలో నక్షత్రాలు పొదగబడినట్లున్న ఆకాశాన్ని చూస్తూ కొంత సమయాన్ని గడిపారు. పిల్లలు ఉదయం వ్యాహ్యాళికి మాస్టర్ కాటేజ్‌కు వెళ్ళి, కాటేజ్ చుట్టూ గల పూతోటలో కొంత సమయాన్ని గడిపారు. తర్వాత "సస్య ప్రపంచం"పై మన మానవ జీవితం ఏవిధంగా ఆధారపడి ఉన్నది అను విషయంపై ఒక వివరణ జరిగింది. మొక్కల సంరక్షణార్థం ఉపయోగించు వివిధ రకముల పరికరములను మరియు మిశ్రమ ఎరువులవాడకం గూర్చి వారికి చూపారు.

మాస్టర్ ఒమేగా స్కూల్ గయాక్లబ్ వారితో జరిపిన సంభాషణా భరిత దృశ్య చిత్రాన్ని ప్రదర్శించారు. వివిధ కళలతో సంబంధించిన పనులతో పిల్లలు తీరికలేకుండా ఉండి సాయంత్రం అవుట్‌డోర్ గేమ్స్ ఆడుకున్నారు. తదుపరి సీనియర్ గ్రూప్ వారు నాటికలను, మరియు విభాగాల వారీగా ప్రదర్శనలు చేశారు. ఒక చలనచిత్ర ప్రదర్శనతో ఆరోజు ముగిసింది.

ఆదివారం సీనియర్లకు "అవసరాలు-కోరికలు" శీర్షికపైన కార్యక్రమం 'ఆరోగ్యవిద్య' పై ఒక సమావేశం మరియు 'సమయపాలన' పై ఒక ప్రదర్శన జరుపబడ్డాయి. జూనియర్లు 'ఒరిగామీ', డమ్‌షరాడ్స్, మరియు రంగులు వేయు కార్యక్రమములతో తీరిక లేకుండా గడిపారు.

మూకాభినయం, హాస్యోక్తులు, పాటలు, నృత్యంతో కూడిన (టాలెంట్ షో) నైపుణ్య ప్రదర్శనను అందరూ ఎంతో ఆనందించారు. క్యాంప్ ముగియు నాటికి పిల్లలు సంతోషంగా మాస్టరుగారి సందేశాలతో స్ఫూర్తి నొంది నూతనోత్సాహంతో వెనుదిరిగారు.

**ఇండోర్**నందు 2009, జూన్ (1-7) తేదీలలో 5-12 సం॥ వారికి సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోదరీలు పుష్ప కర్‌గోంగర్, వినీత రావేర్‌కర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది వాలంటీర్ల సహాయంతో 103 మంది పిల్లలతో నిర్వహించారు.

మిషన్ ప్రార్థన, కొద్దిసేపు మౌనాన్ని పాటించడం, యోగ మరియు పాటలు పాడటంవంటి కార్యక్రమాలు ప్రతిరోజూ జరుపబడ్డాయి. అనేక కార్యక్రమాల ద్వారా విలువల సారాంశాన్ని పిల్లలకు బోధించడం జరిగింది. స్వీయ క్రమశిక్షణ, సాంఘికపరమైన క్రమశిక్షణ మరియు తమకు తామే ఎన్నుకున్న లక్ష్యం పట్ల క్రమశిక్షణఅన్నీ క్రమశిక్షణలోని అంతర్భాగమేనని ప్రదర్శన ద్వారా తెలియచేసారు. సాధన ద్వారా వ్యక్తి పరిపూర్ణుడవుతాడను విషయంలో పని మరియు వారి పట్టుదలలు ముఖ్యమైనవని విస్పష్టీకరించారు. సంతోషము, హర్షం, ఉల్లాసం, ప్రశంస, ప్రేమ, ఆహ్లాదం మరియు నిజాయితీ మరియు ఇతర విలువలపై కూడా దృష్టి సారించారు. ఈ విలువలను అర్థం చేసుకొనుటకు ఒక తోలుబొమ్మలాట ప్రదర్శన సహాయపడింది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'సృష్టి మరియు వాతావరణ పరిరక్షణ' అనే అంశంపై సమర్పించిన ప్రదర్శన, మనకు అన్నియు సమకూర్చి ఇచ్చేది ప్రకృతియే, అన్న వాస్తవాన్ని అందించినది.

చివరిరోజున సహాయం కోసం ఆధారపడిన వయోవృద్ధులు, పిల్లలు నివసించే 'మానవ్ సేవా ట్రస్టు'కు పిల్లలను పిక్నిక్ తీసుకువెళ్ళారు. అక్కడ నివాసితులతో పిల్లలు సమయాన్ని ఆనందంగా గడిపి, ఆటలు ఆడి, వారికి బహుమతుల నిచ్చారు.

ఇంకా అభ్యాసీలు కానటువంటి పిల్లల తల్లిదండ్రులను ఆశ్రమంలోని ఓపెన్‌హౌస్‌కు ఆహ్వానించారు.

*Hyderabad*



*Ahmedabad*





*Indore*



## వార్షిక అఖిల భారత వ్యాసరచనా కార్యక్రమము

ఈ వ్యాసరచన వివిధ విద్యాసంస్థలు, స్కూళ్ళు, కళాశాలలు మరియు "శ్రీ రామ చంద్ర మిషన్" సెంటర్లలో ఆగస్టు 12, 2009 న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యువత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించ బడుతుంది. ఇది శ్రీ రామ చంద్ర మిషన్ యునైటెడ్ నేషన్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఇండియా మరియు భూటాన్) వారితో కలిసి నిర్వహిస్తోంది.

వ్యాసములు క్రింద ఇవ్వబడిన ఏ భాషలలోనయినా వ్రాయవచ్చును. ఇంగ్లీష్, అస్సామీస్, బెంగాలీ, బ్రెయిలీ, గుజరాతీ, హిందీ, కన్నడం, మలయాళం, మరాఠి, ఒరియా, సంస్కృతం, తమిళం, తెలుగు.

### విభిన్న వయస్సుల వారికి ఇవ్వబడిన అంశములు:

**జూనియర్ కేటగిరి** (6-9 తరగతులు)

ప్రేమను ఇవ్వు - ప్రేమను పొందు.

**సీనియర్ కేటగిరి** (10-12 తరగతులు)

ఇతరులు నీకేది చెయ్యాలనుకుంటున్నావో-నీవు వారికి అది చెయ్యాలి.

**కళాశాల కేటగిరి** (UG/PG)

ప్రేమ ఆశాజనకము - ద్వేషము ఆశారహితము.

మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఇ-మెయిల్ : essayevent@smrti.org

## SMRTI నిర్వహించిన శిక్షణా కార్యక్రమములు

బాబూజీ మెమోరియల్ ఆశ్రమము, మనపాక్కం, చెన్నైలో SMRTI జోనల్ కో-ఆర్డినేటర్స్‌కు 3 రోజుల సమావేశం, మే 15 నుండి మే 17 వరకు నిర్వహించబడింది. ఈ సమావేశానికి 68 మంది అభ్యాసీలు దేశం నలుమూలల నుండి హాజరుకావడం జరిగింది.

సో॥ పద్దు నెల్లయప్పన్ క్రొత్తగా వచ్చిన SMRTI సభ్యులను పరిచయం చేసి నూతనంగా చేర్చిన "అభ్యాసీ ట్రయినింగ్ ప్రోగ్రామ్" (ATP) లెవల్ 1 గురించి వివరించారు. ఈ నూతన కార్యక్రమము సహజ మార్గ సాధన యొక్క అన్ని అంశాలను మాస్టరు గారి ప్రసంగాల నుంచి గ్రహించిన ఆడియో మరియు వీడియో క్లిప్పింగుల ద్వారా వివరిస్తుంది. ఈ కార్యక్రమము ఒక సంవత్సరము లేదా అంతకన్న తక్కువ కాలంగా సాధన చేస్తున్న అభ్యాసీలకు ఉద్దేశించినది.

సో॥ మిశాల్ మెహతా మరియు సో॥ పునిత్ లాల్‌భాయ్ "అఖిల భారత వ్యాసరచన కార్యక్రమం-2009" గురించి వివరించారు. ఇది ఆగస్టు 12న నిర్వహించబడుతుంది. బహుమతి ప్రదానం జనవరి 18, 2010న జరుగుతుంది.

సోదరి లలితా శ్రీనివాసన్ మరియు సోదరి అనసూయలు దేశవ్యాప్తంగా "అభ్యాసీ ట్రయినింగ్ ప్రోగ్రామ్" (ATP) కి వచ్చిన వారందరి నుండి Presenter's ను ఎంపిక చేయుటకై పరీక్షను నిర్వహించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అందరు అభ్యాసీలు ఉత్తేజితులయ్యారు. ఇప్పటికే చాలా కేంద్రాలు అందజేయబడ్డ విషయ సంపుటిని ఆధారంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**బారాఘర్** సెంటర్ మే 2, 2009 నిర్వహించిన ఒక కార్యక్రమంలో సుమారు 26 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ప్రతి అంశము తరువాత జరిగిన ప్రశ్నోత్తర కార్యక్రమములు పాల్గొన్న వారికి సాధన పట్ల తమకు గల సందేహాలను తీర్చుకోవడానికి బాగా ఉపయోగపడింది. అంతేకాక వారిని మిషన్ సాహిత్యాన్ని క్రమం తప్పక చదివేందుకు ప్రోత్సహించింది.

**కోయంబత్తూరు**కు చెందిన నచిపాలయం ఆశ్రమములో జూన్, 7 అభ్యాసీలకు ఒక ప్రాథమిక స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 12 మంది అభ్యాసీలకు SMRTI, విషయ సంపుటిని ఉపయోగించారు.

SMRTI కో-ఆర్డినేటర్స్ మరియు ఫీల్డ్ వలంటీర్స్ కొరకు **ముంబయి** సెంటరులో, జూన్ 7న ఒకరోజు సెమినార్ నిర్వహించబడింది. దీనికి 72 మంది హాజరు అయ్యారు. సో॥ సుభాష్ వైద్య (ZIC) మార్పు గురించి,



మరియు సో॥ విశ్వాస్ తిల్లు (SMRTI మహారాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్) ఐక్యరాజ్య సమితి సహకారముతో SRCM ఒక NGO గా పనిచేయుటను వివరించారు.

## VBSE వర్క్‌షాప్ కార్యక్రమములు



టీచర్స్ మరియు వలంటీర్స్‌కు 4 రోజుల వర్క్‌షాప్‌ను **రాంచీ** ఆశ్రమములో మే నెల 12 నుండి 15 వరకు నిర్వహించారు. పట్టణములోని 3 పాఠశాలలు St.Aloysius పాఠశాల, Ursuline Convent మరియు Montfort పాఠశాల, VBSE ప్రణాళికను పాఠ్యాంశాలుగా ఉపయోగించడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ తమ సంస్థలకు చెందిన 16 మంది ఉపాధ్యాయులను ఈ శిక్షణా కార్యక్రమాన్ని పంపించాయి. సుమారు 25 మంది VBSE వలంటీర్సు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రసంగాలను, ఆచరణ సంబంధమైన సమావేశములను మరియు ప్రదర్శనలను చేర్చారు. ప్రదర్శనలు రెండింటిలో భాగం పంచుకునే అవకాశం ప్రతీ ఒక్కరికీ లభించింది. సోదరి సీత ఆధ్వర్యంలో కొంతమందికి VBSE కార్యక్రమాల కోసం నూతన పాఠ్యాంశాలను చేర్చే అవకాశం లభించింది. Ursuline Convent యొక్క ప్రధానోపాధ్యాయులైన సోదరి Mary Grace అంతిమ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలలో నైతిక విలువలను పెంపొందించడానికి తగిన సామాగ్రిని సలహాలను ఉపాధ్యాయులకు అలుపు లేకుండా ఎంతో ఉత్సాహంతో ఇస్తున్న వాలంటీర్లను చూసి ఆమె ఎంతో సంతోషించారు.



ఒక VBSE శిక్షణాకార్యక్రమమును కూడా నిర్వహించడం ద్వారా **దేవాస్** సెంటర్ 5000 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చే బృహత్ ప్రణాళికను చేపట్టింది. ఈ మొదటి కార్యక్రమంలో 54 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు 16 మంది ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాల్గొన్న అభ్యాసీల ప్రసంగములు మరియు వాలంటీర్ల చేత చూపబడిన అనేక ప్రయోగములతో కూడిన ప్రదర్శనలు ఈ కార్యక్రమమునందు ఉన్నాయి. వర్క్‌షాపు చివరి రోజున సోదరి సీత మరియు సోదరి యామిని హైస్కూల్ సంబంధించిన సిలబస్‌ను గూర్చి ప్రసంగించారు. సోదరి సీత చేసిన "టీనేజర్లను తీర్చిదిద్దడం" (Moulding of Teenagers), ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు జిల్లాలోని 27 బ్లాకులలో VBSE శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## బనశంకరి ఆశ్రమము, బెంగుళూరు



బెంగుళూరు మధ్యలో బనశంకరిలో ఉన్న "యోగాశ్రమము" బెంగుళూరులోని నాలుగు ఆశ్రమములలో మొదటిది. సో॥ జె.ఆర్.డి. అయ్యరుగారు కృషి ఫలితంగా 1973 సంవత్సరంలో బెంగుళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (BDA) వారు 150'×100' స్థలమును ఆశ్రమ నిర్మాణం కొరకై ఇచ్చారు. అక్కడ ఒక గది నిర్మించగా ఆశ్రమమును అప్పటి జనరల్ సెక్రటరీ అయిన మాస్టరు సెప్టెంబరు 12, 1976లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూజీ తన సందేశములో ఇలా అన్నారు "ఈ జీవన చక్రంలో మనం ఒక భాగం లేక మామూలుగా చెప్పాలంటే మనం ప్రకృతిలో భాగము. మనము ప్రకృతికి అనుగుణంగా ప్రవర్తించాలి. ప్రకృతిని అధిగమించే ప్రయత్నం చేయకూడదు. ప్రకృతితో సహకరించుటకై అన్ని విషయములు మార్పు చెందినపుడు సమతుల్యత అభివృద్ధి చెందుతుంది. మనం కోరుకునేది అదే. ఈ సమతుల్యత అభ్యాసం ద్వారా పెంపొందుతుంది."



పూజ్య బాబూజీ మహరాజ్‌గారి 80వ జన్మదినోత్సవము ఈ బనశంకరి ఆశ్రమములో ఏప్రిల్ 29, 1978 నుంచి మే 1 వరకు జరిగాయి. సుమారు 2500 మంది అభ్యాసీలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఆశ్రమ స్థలం మొత్తం మరియు దాని ప్రక్కన వున్న రోడ్డు పై షామియానా వేసి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాబూజీ ప్రసంగిస్తూ, "ఉజ్వలమైన వారి ఆశీస్సులతో కూడిన వెలుగుతున్న ఒక జ్యోతివలే నేను కేవలం భారతదేశానికి మాత్రమే కాక సర్వప్రపంచానికి చెందుతాను. అందుచే ఆ పరతత్వం కొరకై ఉన్న ప్రేమలో దాగి ఉన్న సౌందర్యాన్ని అందరూ రుచి చూడాలని నేను కోరుకుంటున్నాను" అని అన్నారు.



ఈ ఉత్సవముల తరువాత ప్రారంభించిన నూతన ధ్యానమందిర నిర్మాణ 1982లో పూర్తి అయ్యింది. ఈ హాలు 2600 చ॥అ॥ వైశాల్యంతో 500 మంది అభ్యాసీలు కూర్చునే వీలుగా నిర్మించారు. ఈ హాలు ప్రకృతి సిద్ధమైన గాలి, వెలుతురుతో ఉండేలా నిర్మించారు.

మెడిటేషను హాలు వెనుకవైపు 1000 చ॥అ॥ వైశాల్యంతో మాస్టరు కాటేజీ, అతిథి గది, కిచెన్, స్నానపుగదులు నిర్మించారు. మెడిటేషను హాలు కింద అడ్మినిస్ట్రేటివ్, అకౌంట్సు కార్యాలయము, పుస్తక విక్రయశాల మరియు ఆశ్రమ మేనేజరు గది ఉన్నాయి. ఈ ఆశ్రమము కుడివైపున మెడికల్ కళాశాల, ఎడమవైపున శ్రీరాఘవేంద్ర గుడి ఉన్నాయి.

చుట్టూ ఎన్నో కొబ్బరి, సపోటా చెట్లతో ఈ భవనం వ్యాపించి ఉంది. ఒక చిన్న తోట మధ్యగల ఫౌంటెన్ ఆశ్రమంలోని పచ్చదనం శోభను అంత ఇనుమడింప చేస్తోంది.



ఆశ్రమంలో ఆదివారం సత్సంగానికి ప్రస్తుతం 700 మంది అభ్యాసీలు హాజరవుతున్నారు మరియు ప్రతి సాయంకాలం ఇక్కడ వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వబడతాయి. మాస్టరుగారు ఇక్కడ విచ్చేసిన సమయంలో సుమారు 2000 వరకు అభ్యాసీలు హాజరు అవుతారు. క్రమం తప్పక శిక్షణా కార్యక్రమములు, ఓపెన్‌హౌస్ సమావేశములు మరియు ఇతర కార్యక్రమములు కూడా ఎల్లప్పుడూ ఇక్కడ జరుగుతుంటాయి.

ఎన్నో సంవత్సరాలనుండి పలు సందర్భాలలో మాస్టర్‌గారి భౌతిక సన్నిధితో ఈ ఆశ్రమం దీవించబడింది. అభ్యాసీలు మాస్టర్‌తో, వారి కుటుంబంతో గడిపిన కాలం నాటి మధురస్మృతు లను గుర్తు చేసుకుంటూ ఉంటారు. మాస్టరు ఈ ఆశ్రమములో కొన్ని వివాహాలు కూడ జరిపించారు. వారి ప్రతి సందర్శన ఇక్కడ ఒక ఉత్సవమే.







To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp
For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This Newsletter is intended exclusively for the members of SRCM.